GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 16-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సత్యం శ్రీరంగం

- కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉంది దీనిపై వెంటనే విచారణ జరిపించాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్) :** రియల్ ఎస్టేట్ కంపెనీలు తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎమ్మెల్యేలను కొనడానికి ఎంత డబ్బు అయిన ఖర్చుపెట్టడానికి పారిశ్రామిక వేత్తలు మమల్ని కలుస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఎక్కువ కాలం నిలబడదు, త్వరలోనే కూల్చబోతున్నాం అని బిఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అధికారం పోయిందన్న అహంకారంతో కల్వకుంట్ల కుటుంబానికి కడుపు మండుతుంది అని అన్నారు. ప్రజలతో ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలగొట్టే నైతిక హక్కు, రాజ్యాంగాన్ని ఖుని చేసే హక్కు మీకు ఎక్కడిది అన్ని అన్నారు, ఇది పూర్తిగా రాజ్యాంగ

మిగతా 2లో



# ఇంజన్‌లో మంటలు..కాలి బూడిదైన బైక్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఒ ఒక్కసారిగా ద్విచక్ర వాహనం లో మంటలు చెలరేగి కొద్దిసేపట్లోనే పూర్తిగా దగ్ధమైంది. వాహనదారుడు అదృష్టవశాత్తు వాహనాన్ని రోడ్డుపైనే వదిలి ప్రాణాలు కాపాడుకున్నాడు. ఈ సంఘటన గచ్చిబౌలిలో మంగళవారం చోటుచేసుకుంది. కర్నూల్ నంద్యాల ప్రాంతానికి చెందిన సయ్య ద్ కేపీహెచ్‌బీ కాలనీలో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ప నిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం కేపీహెచ్‌బీ కాలనీలోని ఇంటి నుంచి తన పల్సర్(ఎన్ఎస్ 200)పై కార్యాలయానికి బయలుదేరాడు. మార్గమధ్యలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో చేరుకోగానే ఇంజన్ వద్ద ఒక్కసారిగా మంటలు రావడం తో వెంటనే బైక్‌ను ఆపి.. కిందకుదిగాడు. మంటలు పెద్ద ఎత్తున వ్యాపించి ద్విచక్ర వాహనం పూర్తిగా ఖాళీ బూడిదైంది. సమాచారం అందుకున్న వట్టినాగులపల్లికి చెందిన అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు.

# నగరంలో సందడి చేసిన బాలివుడ్ సింగర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలో సందడి చేసిన బాలివుడ్ సింగర్ సందడి చేశారు. ప్రముఖ అల్ట్రాఫాస్ట్ ఫ్యాషన్ బ్రాండ్లలో ఒకటైన లిబాస్ తన తాజా ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను నగరంలోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్ వద్ద ప్రముఖ బాలీవుడ్ సింగింగ్ అకాశ చేతుల మీదుగా ప్రారంభించినట్లు లిబాస్ వ్యవస్థాపకుడు, సీఈఓ సిద్ధాంత్ కేశ్వానీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతీయ మహిళలకు ప్రీమియం షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.



# పాలనపై రేవంత్‌కు సోయి లేదు

## బీఆర్ ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరండి

## మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఈనెల 27 న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్‌లో మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం రామిడి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రజల పైన పన్నుల భారం మోపుతున్నారన్నారు. హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి ప్రజలు అసహించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం డమాల్ అయిపోయిందన్నారు. రైతులను, కూలీలు,

2లో

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సత్యం శ్రీరంగం

విరుధంగా మాట్లాడినా మాటలు అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న కుట్ర అని అన్నారు. ప్రభుత్వాన్ని కూల్చే దమ్ము %దీ=వా% వాళ్ళకి లేదు. పదేళ్లు చేసిన అరాచక పాలనలో చేసిన పాపాలు గుర్తుకు లేవా, ఎక్కడపడితే అక్కడ అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారు. అబద్దాల బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్, పూటకో అబద్ధం, మోసమే బిఆర్ఎస్ నైజం అని, అబ్బద్ధపు ప్రచారాలతో ప్రజలను గందరగోళంలోకి నెట్టే ప్రయత్నంలో నిమగ్నమైన కేటీఆర్ అధికారం కోల్పోయిన క్షణం నుడి సీఎం రేవంత్ రెడ్డి ని బద్నామ్ చేసే పనులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రోజుకో డైవెర్షన్ చేస్తున్నారు. ఎక్కడ తమ అక్రమాలు, అన్యాయాలు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి చూస్తున్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉంది. కేసీఆర్ ఫార్మ్ హౌస్ లో పడుకొని ఇవాళ ప్రజాప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ ని కూలదోయడానికి కుట్రలు చేస్తున్నారు. కేసీఆర్ ఆత్మ అయినటువంటి కొత్త ప్రభాకర్ రెడ్డి తో మాట్లాడించిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలి అన్నారు.

## పాలనపై రేవంత్‌కు సోయి లేదు

ఏ వ్యాపారిని తట్టిన కన్నీటి పర్యంతం అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో సుభిక్షంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత రేవంత్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రం ఏమైపోతుందోనని ముఖ్యమంత్రికి సోయిలేదన్నారు. కేసీఆర్ పేరు లేకుండా చేయాలని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుకుంటే అది సాధ్యమయ్యే పని కాదన్నారు. ప్రజల గుండెల్లో కేసీఆర్ సుస్థిరంగా ఉన్నారని తెలిపారు. ఆయన వెంట నడవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రజతోత్సవ సభకు ప్రజలు వెళ్లకుండా పోలీసులు అనేక ఆంక్షలు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మాజీ అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, కందుకూరు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జయేందర్ ముదిరాజు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, తుక్కుగూడ మున్సిపల్ బీ ఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మయ్య,, వెంకట్ రెడ్డి, దీప్ లాల్ చౌహాన్, గడ్డి అన్నారం మాజీ చైర్మన్ రామ్ నరసింహ గౌడ్, జిల్లా అల్వారు సునీత బాలరాజ్, బీరప్ప, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# అమృత్ నగర్ బస్తీ వాసులకు డబుల్ బెడ్ రూం మంజూరుకై జోనల్ కమీషనర్ కు వినతి పత్రం

**కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్) :** ఫతే నగర్ డివిజన్ పరిధిలోని అమృనగర్ తండా వాసులు నాలా పరివాహక ప్రాంతంలో గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. ఇదే ప్రాంతంలో ఇక్కడ దాదాపు 130 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరిలో చాలా మంది పెద్ద ఓపెన్ డ్రెయిన్ (నాలా) నుండి కేవలం 10%-%15 గజాల దూరంలో నివసిస్తున్నారు. దీంతో వారికి తీవ్రమైన ఆరోగ్య మరియు భద్రతా ప్రమాదాలను దారితీస్తుందని వైద్యులు చెపుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పాములు, క్రిమి కీటకాలు, కలుషిత నీరు తరచుగా వారి ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయి. అదే ఈ ప్రాంతంలో అపరిశుభ్రంగా ఉండడ వల్ల చిన్నారులు, వృద్ధులకు ఎంతమాత్రం సురక్షితం కాదన్నారు. ఈ నేపథ్యంలో గత బీఆర్ఎస్ ప్రభుతవంలో 130 కుటుంబాలలో 65 కుటుంబాలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ గృహ పథకం కింద డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించామని తెలిపారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా మిగిలిన 65 కుటుంబాలు ఇప్పటికీ నాణ్యత లేని నివాసాల్లో జీవనం గడుపుతున్నారని, అక్కడ నివాసితులకు సొంతంగా సరైన గృహాలను కొనుగోలు చేయలేకపోతున్నాయని తెలిపారు. వారి పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, మిగిలిన కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు సమస్యను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయక్, మోత్యా నాయక్, పాండు నాయక్, సుదర్శన్ రెడ్డి, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన మీర్పేట్ పోలీసులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** దొంగతనాలకు అలవాటు పడిన ఇద్దరూ నిందితులను సాంకేతిక ఆధారాలతో, నమ్మదగిన సమాచారంతో మీర్పేట్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో పట్టుకొని వారి వద్ద నుండి 17.5 లక్షల విలువచేసే 170 గ్రాముల బంగారు ఆభరణాలు, 250 గ్రాముల వెండి ఆభరణాలను, మూడు మోటార్ సైకిళ్లు, ఒక ఇనుపరాడు తో పాటు స్క్రూ డ్రైవర్ను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ తరలించడం జరిగింది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగోల్ కు చెందిన డ్రైవర్గా పనిచేసే కట్టెల అనుప్ కుమార్ అలియాస్ టింకు, నితీష్, రాజు, వయస్సు 35, అంబర్పేట్ కు చెందిన మహమ్మద్ అఫ్రోజ్ ఖాన్ అలియాస్ ఇప్పు వయస్సు 26, వీరిద్దరూ కరుడుగట్టిన నేరస్తులని మొదటి నిందితునిపై 80 కేసులు, రెండో నిందితునిపై 52 కేసులు పలు పోలీస్ స్టేషన్లో నమోదయి ఉన్నాయని తెలుపుతూ ఇద్దరు నిందితులు తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని రాత్రి సమయాల్లో ఇంటి తాళాలు విరగొట్టి ఇంట్లో ఉన్నటువంటి బంగారు ఆభరణాలు నగదు తోపాటు అక్కడ పార్కింగ్ చేసి ఉన్న మోటార్ సైకిల్ ను కూడా తీసుకువెళ్తారని తెలుపుతూ సాంకేతిక ఆధారాలతో పాటు నమ్మదగిన సమాచారంతో క్రైమ్ సిబ్బంది ఇద్దరు నిందితులను పట్టుకుని వారి వద్ద నుండి వస్తువులను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ తరలించామని ఇన్స్పెక్టర్ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ్ కార్యక్రమం

**చిట్యాల ఏప్రిల్ 15(క్రైమ్ మిర్రర్):** చిట్యాల మండల%శీ% ఎలికట్టే గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సిమంతాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అంగన్వాడి టీచర్లు యు మంగమ్మ,ఏం సరిత లు మాట్లాడుతూ పోషక విలువలు ఉన్నటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. మొదటి 1000 రోజులు పిల్లలు ఎదుగుదలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో ఏ కాలంలో దొరికే ఆహార పదార్థాలు ఆ కాలంలో తీసుకోవాలని ఎక్కువ ప్రోటీన్స్ మినరల్ విటమిన్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని స్థానికంగా దొరికే కూరగాయలు ఆహార పదార్థాలు తీసుకోవాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం రిబ్కా, ఆశా వర్కర్లు విజయ,కవిత గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం లో భాగంగా ఘనంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే

**6 నెలల చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం,,,**

**క్రైమ్ మిర్రర్: కొందుర్గు:-** కొందుర్గు మండలంలో పోషణ పక్షం లో భాగంగా అంగనివాడి విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే జరిపారు మంగళవారం రోజు కొందుర్గు మండల కేంద్రం లో కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముట్ పూర్, ఉత్తరాసి పల్లి, భైరం పల్లి, మహదేవ్ పూర్, సోమారం పాడ్, కొందుర్గు గ్రామాల అంగని వాడి కేంద్రాల నుండి ఐదు సవత్సరాలు నిండిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందించారు, ఈ సందర్భంగా గర్భిణీలకు చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గర్భిణీలకు తల్లిదండ్రులకు చిన్నారుల పోషణకు అవసరమైన చిరుధాన్యాలు మరియు పోషక విలువలతో కూడిన ఆహారానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియజేశారు. గర్భిణీలకు, చిన్నారుల తల్లులకు పోషక ఆహారం యొక్క ప్రాముఖ్యతను అవగాహన కార్యక్రమం అలాగే ఈ కార్యక్రమంలో 6 నెలల చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి పి డి ఓ షబానా.ఎం పీ డీ ఓ అనురాధ, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ జోష్నా పలు గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆయలు మరియు గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.





# ఘనంగా బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాద్లోని నోవాటెల్ లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల్లా రాజేష్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీ లు కూచకుంట్ల దామోదర్ రెడ్డి, బొగ్గరపు దయానంద్ లు రామకృష్ణకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వేడుకల్లో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆనంద్ కుమార్, సంజీవ యాదవ్,.శశి పాల్ రెడ్డి, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థి సమగ్ర అభివృద్ధికి తోడ్పడేవి ప్రభుత్వ పాఠశాలలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగానంద్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని లింగంపల్లిలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగానంద్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో పిల్లల నైపుణ్యాలు వెలికి తీయడంలో ప్రభుత్వ పాఠశాల కీలక పాత్ర పోషిస్తాయని విద్యార్థులకు ఉచిత యూనిఫార్మ్ మధ్యాహ్న భోజనం పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలతో పాటు యోగ ధ్యానము బాలికలకు కరాటే శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల గైర్హాజరు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తూ పాఠశాలకు రప్పించే విధంగా కృషి చేస్తున్నామని లైబ్రరీ సైన్స్ ల్యాబ్ పర్యావరణ విద్య సాంస్కృతి కార్యక్రమాలతో పాఠశాల పూర్తి వసతులతో నిర్మించబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్ మెట్టు అమృతమ్మ గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.




# ముగిసిన 'పది' మూల్యాంకనం

- ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన డిఈఓ రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7 నుంచి నిర్వహించిన పదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనం మంగళవారంతో ముగిసిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మూల్యాంకన కేంద్రంలో చీఫ్ ఎగ్జామినర్లతో డీఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలో మూల్యాంకనం ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవరోధాలు లేకుండా అత్యంత పారదర్శకంగా పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని చెప్పారు. 64 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 384 మంది సహాయ ఎగ్జామినర్లు,130 మంది స్పెషల్ అసిస్టెంట్స్ విధులకు హాజరై 1,34,503 జవాబు పత్రాలను మూల్యాంకనం చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పూర్తి చేశామని, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ఎన్నికలైనా, ఇంటింటి గణనైనా, పరీక్షలు, మూల్యాంకన అయినా అప్పగించిన ఏ విధులైన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే జిల్లా విద్యాశాఖకు మంచి పేరు ప్రతిష్టలను తేవడం చాలా సంతోషదాయకమని అన్నారు. మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఇఓ రమేష్ కుమార్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. చివరి మూల్యాంకన



ప్రక్రియలో పాల్గొన్ని రానున్న విద్యా సంవత్సరంలో పదవి విరమణ పొందనున్న సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, డి రాజయ్య లను చీఫ్ ఎగ్జామినర్లను శాలువాతో సత్కరించారు. గత మూడు సంవత్సరాల నుండి లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలను మూల్యాంకన ప్రక్రియకు అప్పగించి సహాయ సహకారాలు అందిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ రాజును డిఇఓ శాలువాతో సత్కరించారు. పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం చివరి రోజున రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 20482, హిందీ 19180, ఇంగ్లీష్ 11991, లెక్కలు 23406, ఫిజికల్ సైన్స్ 26100, బయోసైన్స్ 14088, సోషల్ 17616, ఒకేషనల్ 1604, తెలుగు రెండోవ సబ్జెక్ట్ 36 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతా, సత్యనారాయణ రెడ్డి, జె. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య నరసింహులు, యంఈఓ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలి

- నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని బి ఆర్ ఎస్ వి కల్వకుర్తి అధ్యక్షుడు దారముని గణేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇస్తామన్న రూ.4వేలు నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు నిండిన యువతకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటీలు పంపిణీ హామీలు వెంటనే అమలు చేయాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన యూత్ డిక్లరేషన్, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం అయినా ఇప్పటికీ రెండు లక్షల ఉద్యోగాలు కాదు కదా కనీసం 2వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేకపోయిందని ఎద్దేవ చేశారు.. గత బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ప్రకటించిన ఉద్యోగాలకే నియామక పత్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందంటూ, నిరుద్యోగ యువతను కాంగ్రెస్ మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలను ఎండగట్టడం కోసం



రాష్ట్రంలోని విద్యార్థులు, యువత ఈ నెల 27న వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దారమోని గణేష్ పిలుపునిచ్చారు. సమావేశంలో శేఖర్ గౌడ్, కృష్ణ, రమేష్, పెరుమాళ్ళ కృష్ణ, పరుశరాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రచారం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక కళా విభాగం చే రైతు భరోసా. సన్న బియ్యం పథకం, స్కిల్ యూనివర్సిటీలు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు. రైతు రుణమాఫీ, 500 రూపాయలకు వంట గ్యాస్ వంటి ప్రభుత్వ పథకాలను ప్రజలకు కళాజాత ద్వారా వివరించారు. పరిసరాల పరిశుభ్రత వడదెబ్బ తీవ్రతపైన ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కళాజాత టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి సంతోష్ రెడ్డి,సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష.గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మణ్ రావు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ప్రకృతి వైపరీత్యం వల్ల పంట నష్టం జరిగి మండలంలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నర్సింహారావు అనే రైతు ఆత్మ హత్య చేసుకోవడం బాధాకరమని కానీ బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ రావు గిరిజన రైతు మరణాన్ని అడ్డుపెట్టుకొని చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ లక్ష్మణ్ రావు ప్రభుత్వం పని తీరుపై మాట్లాడిన మాటలు సమంజసం కాదని అధికారం కోల్పోయి ఎం చేయాలో తెలియని పరిస్థితిలో ఎం మాట్లాడుతున్నారో తెలీకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. వడగండ్ల వాన వచ్చిన తెల్లారు జామునే మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగాన్ని పంపి పంట నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం అందిస్తామని హామీ అధికారులు ఇచ్చారని అన్నారు.యాలం నర్సింహారావు హాస్పిటల్లో ఉండగానే పరామర్శించి దైర్యం చెప్పి ఖర్చులు మొత్తం ప్రభుత్వమే అధికారికంగా చెల్లిస్తుందని చెప్పి రూ, 20వేల ఆర్థిక సహాయంతో



పాటు రైతు మరణంతరం వారి కుటుంబానికి అంత్యక్రియలకు కొంత ఆర్థిక సహాయం అందిస్తే మంత్రి సీతక్కప్రభుత్వం పై కావాలని దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.ఇకనైనా లక్ష్మణ్ రావు నీచ శవ రాజకీయాలు మానుకుంటే మంచిదని లేదంటె ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రదాకార్యదర్శులు చెట్టుపల్లి ముకుందం, బాడిశ ఆదినారాయణ,ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు బోడ జయరాజ్,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లకొండ గ్రామస్తుడు బేగారి గాలయ్యను వరించిన దళిత రత్నఅవార్డు...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చెందిన బేగారి గాలయ్యకు దళిత రత్న అవార్డు వారించింది. సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా దళితులకు అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రటించినట్లు బేగారి గాలయ్య మంగళవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఈ మెరకు రవీంద్రభారతిలో ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం,ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు,రామచంద్రం చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగిందన్నారు.ఈ అవార్డు తన యొక్క భాద్యతను మరింత పెంచిందని చెప్పారు.దళితులందరికి ఈ అవార్డు అంకితం చేస్తున్నట్లు వెల్లడించారు.వెనుకబడ్డ కులాల హక్కులకోసం నిరంతరం కృషిచేస్తానని చెప్పారు.నా సేవలను గుర్తించి దళిత అవార్డుకు ఎంపిక చేసి ప్రధానం చేసిన పెద్దలందరికీ, ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతిఒక్కరికి నా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మొక్కలు ఎండకుండా రోజు నీరు పట్టాలి:ఎంపీవో రాము

**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలోని పల్లె ప్రకృతి వనం,నర్సరీ,కంపోస్ట్ షెడ్ ను మంగళవారం పిట్లం మండల ఎంపీవో,గ్రామ స్పెషల్ ఆఫీసర్ రాము పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ....నర్సరీ లోని



మొక్కలు ఎండకుండా రోజు నీరు పట్టాలని ఉపాధి హామీ కూలీలచే రోజు నీరు పట్టించాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.అనంతరం కంపోస్ట్ షెడ్డును పరిశీలించి,కంపోస్టు షెడ్డు లోని ఎరువును మొక్కలకు ఉపయోగించాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అంజ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత'పై అవగాహన పెంచాలి

- ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలి
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జాతీయ ఆహారభ ద్రత చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని అధికారులను రాష్ట్ర ఫుడ్



కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. నల్లగొండ జిల్లా లోని కొండమల్లేపల్లి, దేవరకొండ మండలలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. అనంతరం కలెక్టరేట్లో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకలి చావుల నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2013లో ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని, తెలంగాణ సర్కారు 2017 నుంచి అమలు చేస్తున్నదని గుర్తుచేశారు. వివిధ సంక్షేమశాఖల ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ విద్య, వైద్యం, వ్యవసాయం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు..ఇందులో భాగంగా తెల్లరేషన్ కార్డుదారులకు ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తున్నదని, ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడికీ నెలనెలా బియ్యం సక్రమంగా అందించాలని సూచించారు..అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టి కాహారం పంపిణీ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మధ్యాహ్న భోజన పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా సంక్షేమ హాస్టల్లో ఉచిత వసతి, భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులపై సర్వే చేసి, పౌష్టికాహారంతో పాటు వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని వైద్య ఆరోగ్యశాఖకు సూచించారు..రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని సూచించారు. జిల్లా, మండల, గ్రామీణస్థాయిలో ఫుడ్ సెక్యూరిటీ ఎన్ఫోర్స్మెంట్ టీంలను, విజిలెన్స్ కమిటీ లను ఏర్పాటు చేసుకొని, ఆహార భద్రత చట్టంపై ప్రజలకు మరింత అవగాహన పెంచాలన్నారు. ఆయనతో పాటు కమిషన్ సభ్యులు భారతి, శారద, జ్యోతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి అండగా ఉప్పల వెంకటేష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని గుండూరు గ్రామానికి చెందిన బోడ బీరప్ప కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఇంటి పెద్ద బీరప్ప మృతి చెందడంతో భార్య, పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో పిల్లల్ని చదివించుకోలేని పరిస్థితిని గురించి కార్మిక సంఘం అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ రావు. ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ స్పందించి గుండూరు గ్రామంలోని బీరప్ప ఇద్దరి పిల్లలని చేర తీసి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఉప్పల ట్రస్ట్ ద్వారా పిల్లలను చదివించే బాధ్యత తీసుకుంటామని ఆయన తెలిపారు.

## దాన్యం కోనుగోలు కేంద్రము ఆకస్మిక తనిఖీ



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంటాలు వెంటనే చేపట్టాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని వేంకేపల్లిలో మహిళా రైతు ఉత్పాదక సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కోనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ధాన్యం తేమ శాతం,వడ్ల నాణ్యత న, తాలు శాతం పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంస్థ నిర్వహకులకు సూచించారు.రైస్ మిల్లర్ల నుండి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రైతులు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుతొ ఎద్దు మృతి..

**క్రైమ్మిర్రర్:కొందుర్గు:-**పిడుగు పాటుకు కాదేద్దు మృతి చెందటం తో కన్నీరు మున్నీరు అయ్యారు రైతు ఈ సంఘటన శ్రీరంగాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది బయ్యని లాలయ్య అనే రైతు యొక్క శ్రీరంగ పూర్ సమీపంలో కరెంట్ సబ్ స్టేషన్ ప్రక్కన గల తన సొంత పొలంలొ ఎద్దు ఉండగా మంగళవారం



3గంటల సమయంలో ఆకస్మికంగా పడిన వర్షనికి తోడు ఉరుములు మెరుపులతో పాటు పిడుగు పడి దాదాపు తొంబై వేయిల విలువ గల ఎద్దు మరణిచింది ఈ సంఘటన తో ఆ రైతు కన్నీరు మున్నీరు అవుతున్నారు, వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న రైతు లాలయ్య తన ఎద్దు మరణించడం తో దిక్కు తోచని స్థితిలో కన్నీరు మున్నీరు అవుతు ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకొంటున్నారు



## ఘనంగా సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున జన్మించిన ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు నిన్న ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు.పల్లా కిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్ని వర్గాలలో ఉన్న ఆయన అభిమానులు మరీ ముఖ్యంగా యువత మహిళలు చిన్నారులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు.అంతకుముందు పల్లా కిరణ్ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలియజేశారు.జన్మదినం ఘనంగా నిర్వహించిన తన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలకబత్తిని కనకయ్య కందుల ఉపేందర్ పెద్ద ఎత్తున పల్లా కిరణ్ అభిమానులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- వేములపల్లి హైస్కూల్లో పోషణ పక్షం కార్యక్రమంలో
- దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** గర్భిణీలు బాలింతలు ప్రతిరోజు భోజనంలో సమతుల్ ఆహారం ఉండేలా చూసుకోవాలని సిడిపిఓ చంద్రకళ అన్నారు.. మంగళవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక జిల్లా ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోషణ పక్షం కార్యక్రమానికి దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ పాల్గొని మాట్లాడారు... కిశోర బాలికలకు, గర్భిణీలు, బాలింతలకు, తీసుకోవలసిన పోషకాహారము తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్యము గురించి తెలియజేశారు. బాలల హక్కులు, బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు వారికి వివరించడం జరిగింది. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ప్రతి రోజు భోజనంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని అన్నారు. చిరుధాన్యాలు ,పప్పులు, పాలు ,గుడ్లు ,ఆకుకూరలు, మునగకాయలు, పల్లీలు, బెల్లము ,నువ్వులు, ఎండు ఖర్జూర ,మొదలైన ఆహారాలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసినారు. అనంతరం ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన మరియు రెండు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భవతులకు శ్రీమంతం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం, హెల్త్ సూపర్వైజర్ శాంతా, ఏపీఎం నిజాముద్దీన్, అంగన్వాడి సూపర్వైజర్ పరిమి, రజిని, నాగమణి, హెల్త్ సిస్టర్స్ శైలజ, కవిత, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, పిల్లలు, బాల బాలికలు పాల్గొన్నారు...



# ప్రముఖ సాహితీవేత్త బుక్క సత్యనారాయణ ను ఘనంగా సన్మానించిన రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

- సత్యనారాయణ సాహిత్య, సామాజిక సేవలను అభినందించిన వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ప్రముఖ సాహితీ వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుక్క సత్యనారాయణకు సాహిత్యంలో నంది పురస్కారం జాతీయ ఉగాది పురస్కారం మరియు ఆదర్శ దంపతులు హైదరాబాదులోని సుందరయ్య కళానిలయంలో ఆదివారం ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఢిల్లీ హైకోర్టు జడ్జ్ బి ఎస్ నారాయణ మరియు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిటైర్ జడ్జ్ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ శ్రీ చంద్రయ్యల చేతుల మీదుగా ఒకేసారి మూడు పురస్కారాలు అందుకున్నారు. హైదరాబాదుకు చెందిన ప్రముఖ సంస్థ ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలో ఖమ్మం నగరానికి చెందిన కవి రచయిత సామాజిక సేవకులు బుక్కా సత్యనారాయణ ఒకే వేదికపై ఒకే సంస్థ నుండి వేరువేరు విభాగాల్లో మూడు పురస్కారాలు మూడు విశిష్ట పురస్కారాలు అందుకున్న తొలి జిల్లా వ్యక్తిగా అరుదైన గుర్తింపు పొందారు. రెండు తెలుగు రాష్ట్రాలలో సాహిత్య సామాజిక రంగాల్లో సేవలందించిన కవి రచయిత సామాజిక సేవకులు సత్యనారాయణ సేవలను గుర్తించి హైదరాబాదుకు ఆహ్వానించి పురస్కారం అందించి గౌరవించడం గొప్ప సాంప్రదాయమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో పాల్గొని అప్పటి ముఖ్యమంత్రిచే సాహితీ పురస్కారం నగదు పురస్కారం అందుకున్నారని దీనికి నేను ఎంతో గర్విస్తున్నానని వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో నిర్వహించిన ఆరు ప్రపంచ తెలుగు రచయితల మహాసభ అన్నింటిలో పాల్గొని జిల్లా స్థాయి నుండి రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ గుత్తికొండ సుబ్బారావు మరియు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జ్ జివి రమణ ఏపీ హైకోర్టు రిటైర్డ్ జడ్జి శేష సాయి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వంటి ప్రముఖులతో సాహితీ పురస్కారాలు తీసుకోవడం నాకు గర్వంగా ఉందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఒంగోలు రాజమండ్రి విశాఖపట్నం మచిలీపట్నం విజయవాడ వరంగల్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో సాహితీ సభల్లో కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి ఉధృతంగా ఉన్న సమయంలో చనిపోయిన వారిని ఖననం చేయుట, చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్య సహాయం ఇప్పించటం, కరోనా పరిస్థితులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి సేవలు అందించి ఇన్ని జాతీయ పురస్కారాలు తీసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు...సత్యనారాయణ కవిగా రచయితగా సమాజ సేవకులుగానే కాక వికాస వేదిక గౌరవాధ్యక్షులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మునిసిపల్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా కూడా బహుముఖ సేవలందిస్తున్నారని ప్రశంసించారు. సత్యనారాయణ మునుముందు ఇంకా ఎన్నో పురస్కారాలు అవార్డులు అందుకోవాలని అభిలిసిస్తున్నట్లు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల గాంధీ, మేకల బిక్షమయ్య, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, విజయ్ కుమార్, కేదాసు నరసయ్య, మరియు తెలంగాణ ఉద్యమకారులు నరేందర్ ఈ కార్యక్రమానికి వచ్చిన మధిర సత్తుపల్లి పెనుబల్లి కొత్తగూడెం ఎల్లందు నుండి పెద్ద ఎత్తున వారి అభిమానులు బంధువులు స్నేహితులు పాల్గొన్నారు.

# బాలానగర్ కళ్యాణి నగర్ లో నీటి కలుషితం.... ఆందోళనలో కాలనీవాసులు

- అనారోగ్య భారిన పడుతున్నామని కార్పొరేటర్ కి సమస్య వివరించిన కాలనీవాసులు

**బాలానగర్, ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ కళ్యాణి నగర్ లో నీటి కాలుష్యం వల్ల కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ఇది వారి ఆరోగ్యం, జీవనోపాధికి హాని కలిగిస్తుందని కాలుషితమైన నీరు తాగడం వలన కలరా, హెపటైటిస్ వంటి వ్యాధులకు కారణమవుతాయాన్ని కళ్యాణి నగర్ కాలనీ అధ్యక్షుడు వసంత్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ప్రజలతో కలిసి కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కి కలిసి సమస్యను వివరించారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వెంటనే అధికారులతో ఫోన్ లో చర్చించి, తగు సూచనలు చేశారు. కళ్యాణి నగర్ లో కాలుష్య నీటి సమస్యను అరికట్టేందుకు, అలాగే లో



ప్రెషర్ సమస్య పై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. కాలనీ వాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫ్రీ-బిల్ వర్తించేలా చర్యలు చేపట్టి సమస్య సత్వర పరిష్కారం కొరకు కృషి చేయాలని కార్పొరేటర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కళ్యాణ్ నగర్ వాసులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం సాధికారత సాధించాలి

- పద్మశ్రీ డాక్టర్ ఏ ఎస్ నారాయణ
- మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేసిన
- రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి




**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్15(క్రైమ్ మిర్రర్):** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి, సాధికారత సాధించాలని పద్మశ్రీ డాక్టర్ ఏ ఎస్ నారాయణ సూచించారు. స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రంలో సర్టిఫికెట్లు పొందిన 45 మంది మహిళలకు రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి రూ.3 లక్షలు విలువైన కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఏ ఎస్ నారాయణ మాట్లాడుతూ, మానవత్వం సమానత్వం ప్రేమ తత్వం బోధించిన సాయినాధుని స్ఫూర్తితో సేవా కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫ్లోరోసిస్ బాధితులకు పలు రకాలుగా సేవలు అందించినట్టు చెప్పారు. రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో ఆపన్నులను, దీనులను, నిరుపేదలను నిరాశ్రయులను ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. 2013లో ట్రస్టును ప్రారంభించామని చెప్పారు. మహిళలు తాము నేర్చుకున్న కుట్లు అల్లికలతో స్వయంగా ఉపాధి పొందుతూ మరి ఎంతో మందికి మార్గదర్శక నిలవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన దాంట్లో కొంత అవసరమైన వారికి అందించాలని కోరారు. స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ వృత్తులను మరింత నవీకరించుకునేందుకు తమ సంస్థ ద్వారా రాష్ట్రంలో 50 విస్తరణ కేంద్రాలు లు నిర్వహిస్తున్నామని చెప్పారు వేల మందికి శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాన్ని జీవనోపాధిని పెంచుకునేలా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. శిక్షణను ఉచితంగా అందిస్తున్నామని యువత వినియోగించుకోవాలని కోరారు. ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కృష్ణమూర్తి, పోలీస్ ఎస్ఐ జగన్, సెర్ప్ ఏపీఎం యాదయ్య, సామాజిక కార్యకర్తలు పర్ని శివారెడ్డి, సుక్క సుదర్శన్, సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధి చిలువేరు హరిప్రసాద్, ప్రవాస భారతీయ విద్యార్థులు తేజ, త్రిష, శ్రీరామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వారిని ఘనంగా సన్మానించారు.

### సర్టిఫికెట్లు పంపిణీ

సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపుర్ లోని శిక్షణ కేంద్రంలో టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోజి మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 75 మంది మహిళలకు ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి, పద్మశ్రీ డాక్టర్ ఏ ఎస్ నారాయణ చేతుల మీదుగా సర్టిఫికెట్లను మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హా ల్ లో నిర్వహించిన సర్టిఫికెట్ల ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శిక్షకురాలు వినోద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని కూలుస్తామన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

- కూలదోయడానికి ఆర్థిక వనరులు ఇస్తామన్న వారిపై సైతం చర్యలు తీసుకోవాలి
- రాజ్యాంగాన్ని అవమానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి అనర్హుడు
- కేసు నమోదు చేయాలని కోరుతూ కూకట్ పల్లి ఏసిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు




**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కూకట్ పల్లి ఏసిపికి ఫిర్యాదు చేసిన వారిలో ఏ బ్లాక్ అధ్యక్షుడు ఈ నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, ప్రజల చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రకు పాల్పడినందుకు దుబ్బాక ఎమ్మెల్యే కోఠ ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, తెలంగాణలో ప్రజలచే రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసేలా కుట్రపూరితమైన ప్రకటనలు చేసిన దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అభ్యర్థించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం జరిగిన నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద పలువురు వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ డీలర్లు తనను సంప్రదించి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారు" అని చెప్పారు. ఈ చర్య ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి, తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశం ఉన్నదని పేర్కొన్నారు. తాము భావిస్తున్న దాని ప్రకారం ఈ ప్రకటనలు ఒక సీనియర్ ప్రజా ప్రతినిధి చేయడం ప్రజాస్వామ్యానికి శత్రుత్వంగా భావించాలి. ఇలాంటి ప్రకటనలు అవినీతిపరమైన నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ మాఫియా వలయాల ప్రమేయాన్ని సూచిస్తున్నాయని, ఇది రాష్ట్రంలో చట్టబద్ధమైన పరిపాలనకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో పాటు ఆయన్ను కలిసిన పేరులేని వ్యాపారులు, రియల్టర్లు మీద కూడా కేసులు నమోదు చేయాలని, నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ ద్వారా ప్రోత్సహించబడుతున్న ఈ కుట్రపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రాజ్యాంగాన్ని అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై త్వరలోనే స్పీకర్, గవర్నర్ లకు ఫిర్యాదు చేస్తామని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. పాల్గొన్నవారు మేకల మైకల్, కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సాయి రెడ్డి, దేవ సహాయం, అక్బరుద్దీన్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రా నగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్) :** భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి, స్వతంత్ర్య భారతదేశంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి, దేశంలోనే ప్రముఖ న్యాయనిపుణుడిగా, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా అంబేద్కర్ ఎంతో ప్రసిద్ధిగాంచారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పుట్టపాక మధు అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పుట్ట మధు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ అంబేద్కర్ మహెూన్నతమైన వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా బడుగు, బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బోలే రాజ్ కుమార్, కోశాధికారి ఎత్తపు ప్రకాష్, దావీదు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ కి శుభాకాంక్షలు తెలిపిన రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** నేలకొండపల్లి కి నూతనంగా వచ్చిన తహసీల్దార్ వెంకటేశ్వర్లు ని నిన్న నేలకొండపల్లి రియల్ ఎస్టేట్ సంఘం మండల అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యాలయ సిబ్బందికి సభ్యులకు వివిధ గ్రామాల నుండి వచ్చిన పెద్దలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ భూ సమస్యలను భూభారతి ద్వారా తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కైలాస వెంకటేశ్వర్లు మోర మల్లయ్య మైస శంకర్ గుడిపాటి ముక్కంటి గోళ్ళ శ్రీనివాసరావు కట్టెకోల చిన్నికృష్ణ చింతలపాటి భాస్కరరావు పోన్నగాని రాంభాస్కర్ జిడుగు వెంకటనారాయణ ఎండి వాజిద్ షేక్ సైదులు షేక్ ఖాసిం సాహెబ్ గునగంటి రామ్మూర్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ కు చెందిన పరంజ్యోతికి అద్భుత ప్రదర్శనలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ చెందినకు 39 సం. ఎం.జె. పరంజ్యోతి అద్భుతమైన సంగీత ప్రదర్శనతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి అరుదైన ఘనత సాధించారు. గతేడాది డిసెంబర్ 1న విజయవాడలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్‌లో లీడ్ మేనేజర్ ఆగుస్టీన్ డాండింగి వేణుగోపాల్ నేతృత్వంలో ఏకంగా 1046 మంది కళాకారులు ఏకకాలంలో 'శంకరాభరణం' రాగాన్ని మొత్తం పూర్తి మూడు తాళాల్లో గంట పాటు ఆలపించి ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ న్యాయ నిర్ణేత రిచర్డ్ విలియమ్స్ స్టెన్నింగ్ పరిశీలించి ధృవీకరించారు. ఈ ఘనత సాధించినట్లు అధికారిక ధృవీకరణ డిసెంబర్ 9, 2024న ప్రకటించారు. దీనికి సంబంధించి మంగళవారం హైదరాబాద్‌లోని మణికొండలోని ది లైఫ్ చర్చ్‌లో బహుమతి పురస్కార కార్యక్రమం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరంజ్యోతి ఆనందం వ్యక్తం చేస్తూ ఈ రికార్డు తన "నిజమైన విజయం" అని, తన "కృషి, పట్టుదల,"సంగీతం పట్ల అంకితభావానికి" నిదర్శనమని అన్నారు. ఈ అద్భుతమైన కార్యక్రమం కోసం తాను గత రెండేళ్లుగా సన్నద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రదర్శన జరిగిన రోజే పూర్తి రికార్డింగ్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రధాన కార్యాలయానికి పంపినట్లు పరమ జ్యోతి వివరించారు. క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, వారి రికార్డుకు సంబంధించిన అధికారిక ధృవీకరణ డిసెంబర్ 9, 2024న వారికి




అందింది. ఈ అసాధారణ విజయం ఎం.జె. పరంజ్యోతికి వ్యక్తిగత గుర్తింపును తీసుకురావడమే కాకుండా, ఈ ప్రాంతంలోని గొప్ప సంగీత ప్రతిభను, వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. పరంజ్యోతి యొక్క అంకితభావం, 1046 మంది కళాకారుల యొక్క సమిష్టి కృషి సంగీత చరిత్రలో ఒక కొత్త మైలురాయిని సృష్టించింది. తద్వారా వారికి ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో సముచిత స్థానం లభించింది.

# అక్రమ ఇసుక వ్యాపారం చేస్తాం..! ఎవరు ఆపుతారో చూస్తాం..!

- పోలీసులు, రెవెన్యూ అధికారులంటే లెక్కేలేదు
- ఇసుకాసురుల ఆగడాలు అన్ని ఇన్ని కాదు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 15:** అనుమతులు లేకుండా పట్టపగలే సహజవనరులను దోచుకుంటున్నా అక్రమార్కులకు హద్దు అదుపు లేకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాకు అలవాటు పడి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు అడ్డుకట్ట వేసేదెప్పుడు అనే ప్రశంసలు వెలువడుతున్నాయి. కౌడిపల్లి మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో అక్రమార్కులు తమదైన శైలిలో అడ్డు అదుపు లేకుండా రోజుకు రెండు, మూడు ట్రిప్పులకు తగ్గకుండా ఇసుక వ్యాపారం సాఫీగా సాగిస్తున్నారు. అడిగే వారిని అదరగొడుతూ హద్దు మీరుతున్నారు. తమను ఎవరు ఆపుతారు పోలీసులా, రెవెన్యూ అధికారులా..? ఎవరు ఆపుతారో చూస్తాం అంటూ ఫీంకరిస్తున్నారు. తమ వైపు ఎవరన్న రాగలరా వచ్చి ఆపగలరా..? అంటూ దబాయిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను యదేచ్ఛగా కొనసాగిస్తూ అధికారులకే సవాళ్లు విసురుతున్నారు ఇసుకాసురులు. ఎమ్మార్వో ఆంజనేయులు వివరణ: అక్రమ ఇసుక తరలింపు పై ఎమ్మార్వోని విలేకరులు వివరణ కోరగా, అనుమతులకు విరుద్ధంగా సహజవనరులను దోచుకుని సొమ్ము చేసుకునే వారిని ఉపేక్షించబోయేదిలేదని, అలాంటి వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎస్సై రంజిత్ రెడ్డి వివరణ: సహజవనరులను దోచుకుంటూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఉపేక్షించబోమని, అలాంటి వారిపై సంబంధించిన పలు





సెక్షన్ల కింద కేసు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకొనబడి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు

# చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో పోషణ పక్షంలో భాగంగా నవజాత శిశువు యొక్క మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత, తల్లి యొక్క సంరక్షణ పిల్లల ఎదుగుదలను గురించి నంచర్ల గ్రామంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో అవగాహన కల్పించడం కోసం అలాగే చిరుధాన్యాల ప్రాముఖ్యతను గర్భిణీ బాలింత స్త్రీలకు వివరిస్తూ



పౌష్టికాహారం తీసుకోవడంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు ఆకలి పరీక్ష నిర్వహించడం, క్రమక్రమంగా పిల్లల యొక్క బరువును, ఎదుగుదలను ఏ విధంగా తల్లి వృద్ధి చేయడం అనే అంశాల పైన అవగాహన కల్పించడం జరిగింది . దీనిలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు ఉమా రాణి, అనిత, పద్మ, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



# బిఆర్ఎస్వి పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన శివరాత్రి విద్యాసాగర్

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 15(క్రైమ్ మిర్రర్):** ఏప్రిల్ 27 వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో వేములవాడ లక్ష్మీనరసింహ ఆలయ నుండి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్రకు నారాయణపూర్ మండల గుడిమల్కాపురం గ్రామం నుండి బయలుదేరిన బిఆర్ఎస్వి పాదయాత్రను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి విద్యాసాగర్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, నాయకులు మన్నె చిత్రసేనారెడ్డి, సిద్ధ గొని శ్రీను, బోయ శ్రీరామ్, నలపరాజు రమేష్, మహేందర్, ఫర్హాన్, పగిళ్ల శ్రీకాంత్, తరుణ్ నాయక్ పాల్గొన్నారు.

# వరంగల్ సభ ద్వారా టిఆర్ఎస్ శక్తిని చాటుదాం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో టీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగబోయే భారీ బహిరంగ సభ వరంగల్ ను ఘనవిజయంగా నిర్వహించాలనీ, ప్రతీ కార్యకర్త తన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె స్పష్టం చేశారు. నియోజకవర్గం మొత్తం నుండి కార్యకర్తలు భారీగా తరలివచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియజేశారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి బలమైన అండగా నిలవాలని, వరంగల్ సభ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా టీఆర్ఎస్ శక్తిని ప్రతిపాదించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వనజీవి రామయ్య మృతి పై వెంటపల్లి సత్యనారాయణ కార్టూన్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలో కోటి మొక్కలు నాటిన పద్మ శ్రీ వనజీవి రామయ్య మృతికి ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ తన కార్టూన్ ద్వారా నివాళులర్పించారు. 2017లో వన జీవి రామయ్యకు పద్మశ్రీ అవార్డు లభించిన సమయంలో వెంటపల్లి తన కార్టూన్ ద్వారా రామయ్యకు అభినందనలు తెలిపారు. ఇప్పుడు వనజీవి రామయ్య మృతితో చెట్లు కన్నీటి పర్యంతమైన రీతిలో కార్టూన్ అద్భుతంగా వేశారు.

## మిర్యాలగూడలో అపోలో హాస్పిటల్ ప్రత్యేక ఆఫర్ %-% ఉచిత డాక్టర్ కన్సల్టేషన్!

**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ :** మిర్యాలగూడలో ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు అపోలో రీచ్ హాస్పిటల్ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31వ తేదీ వరకు ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ (ఫ్రీ ఓపీ) సేవలు అందుబాటులో ఉంచినట్లు హాస్పిటల్ అధికారులు తెలిపారు. కార్డియాలజీ:గుండె సంబంధిత సమస్యలు,న్యూరాలజీ: నరాల, వెన్నుపూస, మెదడు సమస్యలు,నెఫ్రాలజీ: మూత్రపిండాల వ్యాధులు, జనరల్ మెడిసిన్: డయాబెటిస్, జ్వరం, థైరాయిడ్, శ్వాసకోశ సమస్యలు,జనరల్ సర్జరీ: పొత్తికడుపు, గాల్ బ్లాడర్, హెర్నియా, కణితులు, గ్యాస్ట్రోఎంటరాలజీ: జీర్ణాశయ సంబంధిత చికిత్సలు,ఆర్థోపెడిక్స్: ఎముకల సమస్యలు, అత్యాధునిక వైద్య పరికరాలు, పరిశుభ్రమైన వాతావరణం, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలతో అపోలో రీచ్ హాస్పిటల్ నాణ్యమైన వైద్య సేవలను అందిస్తోందని నిర్వాహకులు తెలిపారు. సేవల లభ్యత స్థలం: అపోలో రీచ్ హాస్పిటల్, డాక్టర్స్ కాలనీ, మిర్యాలగూడ అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించవలసిన నంబర్: 8886 44 8886,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని హాస్పిటల్ ప్రతినిధులు సూచిస్తున్నారు.




# ప్రజాస్వామ్య పరిరక్షణకై జై బాపు జై భీమ్ జై సంవిధాన్ : మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మస్ గూడ కమాన్ నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ భారతదేశ ప్రజల ఆరాధ్య దైవం

- అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి
- సల్కునూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో
- మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని వాడవాడల ఏర్పాటు చేసి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్ అన్నారు.. మంగళవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని సల్కునూరు గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్ ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వాడవాడనా ఏర్పాటు చేసి అంబేద్కర్ చేసిన సేవలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని అన్నాడు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశాడని అలాగే ఇప్పుడు ఎస్సీ, ఎస్టీలు చట్టసభలలో పొందుతున్న రిజర్వేషన్లు అంబేద్కర్ పుణ్యమని అని ఆయన కొనియాడారు.. అంబేద్కర్ భారతదేశ ప్రజల ఆరాధ్య దైవం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి తాజా మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, నాయిని భాస్కర్, అంజి గౌడ్, వీటి, రాంబాబు, శ్రీనివాస్, చిర క్రాంతి, ఉపేందర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు...



# సన్నబియ్యంతో నిరుపేదలు పేదలు సంతృప్తి

- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్) :** రేషన్ షాపులలో సన్న బియ్యం అందించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు, నిరుపేదలు ఎంతో సంతృప్తి పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందుజ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రితీష్ రావు, తెలంగాణ రాష్ట్ర నాయకుడు పృధ్వీ రాజ్ తో కలసి తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కాలూరులో సన్నబియ్యం లబ్ధిదారు ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. గతంలో దొడ్డు బియ్యంతో పోల్చితే సన్నబియ్యం పంపిణీ వేగంగా జరుగుతోందని, ప్రజలంతా రేషన్ షాపుల్లో సన్న బియ్యం తీసుకుంటున్నారని చెప్పారు. గత పాలకుల లెక్కా మాటలు చెప్పకుండా.. చేతల్లో చూపించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

